విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 31 అక్టోబరు 2024   8 పేజీలు

పేలుతున్న టపాసుల ధరలు...

పడిపోతున్న కొనుగోలు శక్తి
గగ్గోలుపెడుతున్నసామాన్యుడు

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లా కేంద్రమైన ఏలూరులోని బాణాసంచా దుకాణాలలో టపా సులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది టపాసులు ధరలు 15% ఎక్కువగా పెరిగాయి. ఏలూరులోని డి సి ఎం ఎస్ ధరలతో పోలిస్తే స్థానిక ఇండోర్ స్టేడియంలో ఇంకా నగరంలోని పలు ప్రాంతా ల్లోని బాణాసంచా దుకాణాలలో ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. దీపావళి పండుగ అంటే చాలు పిల్లలనుంచి పెద్దల దాకా టపాసులు కాల్చడం అందరికీ ఇష్టమే. అయితే విపరీ తంగా పెరిగిన టపాసుల ధరలు చూసి సామాన్యులు గుండెలు బాదు కుంటున్నారు. టపాసుల రేట్లు చూసి ప్రజలు జావగారిపోతున్నారు. నిరుత్సాహం ఆలుము కుంటోంది. దీపావళి పండుగ అంటే వృధా అనే స్థితికి ప్రజలు దాదాపుగా చేరుకున్నారని చెప్పాలి. వేలాది రూపా యలు ఖర్చుపెట్టిన సరే కనీసం క్యారీ బ్యాగ్ కూడా నిండటం లేదు. ఏటేటా కొనుగోలు శక్తి అంతకంతకు పడిపోతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీపావళి పండుగ వస్తే అధిక ధరలకు బాణాసంచా కొనుగోలు చేయలేక మెజారిటీ ప్రజలు భయపడిపోతున్నారు. వ్యాపారులు ఇష్టారాజ్యంగా నోటికొచ్చినంత ధరలను ప్రతి వస్తువుకి చెపుతునప్పటికీ అడిగే నాధుడే కరువయ్యాడు.డి సి ఎం ఎస్ లో బాణాసంచదారలు ఇలా ఉన్నాయి...కాకరపు వత్తులు తొమ్మిది సెంటీమీటర్లు సాదా ఒకపెట్టే 25 రూపాయలు, ముత్యాలు ఒక పెట్టే 30 రూపాయలు,అశోక భూ చక్రాలు స్వస్తిక్ వీల్ 380 రూపాయలు, విష్ణు చక్రాలు డీలక్స్ బాక్స్ 300 రూపాయలు,తాళ్లు పెద్దవి పెట్టె 200 రూపాయలు పలుకుతున్నాయి. వెన్న ముద్దలు బాక్స్ 100 రూపా యలు, పెన్సిల్‌బాక్స్ 140 రూపాయలు, లక్ష్మీ ▶మిగతా 2లో..

సమస్యల పరిష్కారానికి
ప్రజా సంఘాలు పోరాడాలి : కారం దారయ్య

విశాలాంధ్ర - వేలేరుపాడు : గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే వరకు ప్రజా సంఘాలు పోరాటం కొనసాగించాలని సీపీఐ పోలవరం నియోజక వర్గ కార్యదర్శి కారం దారయ్య అన్నారు. కన్నాయిగుట్టలో బుధవారం నిర్వహించిన గ్రామశాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. స్థానికంగా అనేక సమస్యలు ఉన్నాయని ప్రతి సమస్య మండల నాయకత్వానికి తెలియజేసి పరిష్కారం అయ్యేవరకు కృషి చేయాలన్నారు. మండలంలో ముఖ్యంగా ఇప్పుడు ఎదుర్కొంటున్న పోలవరం నిర్వాసిత సమ స్యలపై అవసరమైన మేరకు పలు దఫాలుగా పోరాటాలు కొనసాగించాలన్నారు. అక్టోబర్ 31వ తేదీన ఏఐటీయూసీ 105వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా అన్ని శాఖలలో జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టి డిసెంబర్ 26కి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగుపెడు తుందన్నారు. పేద బడుగు, బలహీన వర్గాలు, కార్మిక సమస్యలపై చేసిన ▶మిగతా 2లో..

త్వరలో భీమవరం సుందరీకరణ

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : భీమవరం పట్టణం రాబోయే రోజుల్లో సుందరీకరణతో కొత్త రూపు సంతరించుకొనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం సుందరీకరణ పనులపై జిల్లా జాయింట్ కలెక్టర్, భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ టి.రాహుల్ కుమార్ ▶మిగతా 2లో..

కౌలు రైతులు, ఎస్సీ సొసైటీ సమస్యల పరిష్కారానికి
పెద్దఎత్తున ఉద్యమించాలి : సీపీఐ

విశాలాంధ్ర - రాజోలు : సఖినేటిపల్లి మండలం లక్ష్మి నరసింహ స్వామీ, నీలకంఠంశ్వర స్వామి, రాఘవేంద్ర స్వామి దేవస్థానం తదితర దేవస్థానం కౌలు రైతుల సమస్యలు, ఎస్సీ సొసైటీలు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని సీపీఐ రాజోలు నియోజకవర్గ కమిటి ప్రజలకు, రైతులకు విజ్ఞప్తి చేసింది. బుధవారం మండలంలోని కేశవదాసు పాలెంలో కౌలు రైతు సంఘం నాయకులు నల్లి బుజ్జిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు, రాజోలు నియోజకవర్గ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, రైతుసంఘం రాష్ట్ర నాయకులు చెల్లుబోయిన కేశవశెట్టి పాల్గొని మాట్లాడారు. దేవస్థానం బీడు భూములలో సైతం పేదలు భూములను సాగుచేసు కుని కట్టుకున్న ▶మిగతా 2లో..

సంక్షేమ విద్యార్థులకు
ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం జిల్లాలో ఉన్న 55 సంక్షేమ వసతి గృహాలు జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ సదుపాయ కల్పనకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో గోదా వరి భవన్‌లో ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు ▶మిగతా 2లో..

ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం

- బ్యాంకు గ్యారంటీ చెల్లించిన మిల్లులకు మాత్రమే ధాన్యం రవాణా
- జిల్లాలో 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం : కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : బ్యాంకు గ్యారంటీ చెల్లించిన మిల్లులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను అనుసంధానం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ చాంబర్లో ఖరీఫ్ 2024- 25 సంవత్సరంలో ధాన్యం సేకరణ పై జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు తో కలసి సమన్వయ శాఖల అధి కారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను అందిస్తామని తెలిపారు. జిల్లాలో 220 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించామన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలోని రైతుల నుంచి 2 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ ప్రాథమిక లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. ఇప్పటివరకు 350 మంది రైతుల నుంచి 2,733 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం ▶మిగతా 2లో..

ఆనందోత్సాహాల మధ్య దీపావళి జరుపుకోవాలి

ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండుగను జరుపుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో మంచిని తీసుకురావడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. దీపావళి పండుగ అంటే దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండుగను జరుపుకుంటామని ఆయన పేర్కొన్నారు. బాణాసంచా విషయంలో పిల్లలపట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తమ తమ రంగాల్లో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని రాష్ట్రమంత్రి పార్థసారథి ఆకాంక్షించారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు రక్త పరీక్షలు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి మంగళవారం అన్నారు. గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సౌజన్యంతో బ్లడ్ గ్రూపింగ్ హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపవరం పీహెచ్ సి డాక్టర్ సంతోష్ నాయుడు మాట్లాడుతూ గ్రామీణ మహిళలు కళాశాలలో చదువుతున్న విద్యార్థులు రక్తహీనత సమస్యలు ఎదుర్కొనేందుకు తగిన అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. రక్తహీనత సంబంధిత ఆరోగ్య సమస్యలు నివారించడానికి క్రమమైన ఆరోగ్య పరీక్షలు సమతుల్యమైన ఆహారం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వాటి ప్రాధాన్యత పై గ్రామీణ మహిళలకు విద్యార్థులకు విలువైన సలహాలు అందించారు. తక్కువ హిమోగ్లోబిన్ స్థాయిలు ఉన్న మహిళలకు అవసరమైన మందులు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జె విల్సన్ బాబు వైస్ ప్రిన్సిపాల్ పి మధు రాజు, డా. చైతన్య ,ఎస్ వెంకన్న బాబు డా. జి వెంకట్రావు ఇతర అధ్యాపకులు అధ్యాపక కేతర సిబ్బంది పాల్గొన్నారు.

చెడుపై విజయం దీపావళి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పశ్చిమగోదావరి జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శుభాకాంక్షలు తెలియ జేశారు. చెడుపై సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటామన్నారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగ సమయంలో కుటుంబ సభ్యులందరూ ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరికి కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

కలెక్టర్ కె. వెట్రిసెల్వి దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : దీపావళి పండుగ సందర్భంగా ఏలూరు జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి శుభాకాంక్షలు తెలిపారు. దీపా వళి పండుగ జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకునే సమయంలో టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

నేడు జాతీయ ఐక్యతా దినోత్సవం

విశాలాంధ్ర - ఏలూరు: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ నెల 31న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బంది, రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయాలని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో ముఖ్యప్రాంతాల్లో రన్ ఫర్ యూనిటి నిర్వహించాలన్నారు.

పేలుతున్న టపాసుల ధరలు

(1వ పేజీ తరువాయి)

బాంబులు పెద్దవి ఒక్కొక్కటి 45 రూపాయలు, సీమటపాకాయలు 1000 వాలా 700 రూపాయలు, హైడ్రోజన్ బాంబులు బాక్స్ 170 రూపాయలు, రాకెట్స్ ప్యాకెట్ 300 రూపాయలు, గిఫ్ట్ బాక్స్ పెద్దది 4750 రూపాయలు, అగ్గిపెట్టెలు డజన్ 135 రూపాయలు, సాదా 55 రూపాయలు, 100 షాట్స్ 2000 రూపాయలు, క్యారీ బ్యాగ్ 10 రూపాయలు మతాబులు కేజీ 320 రూపాయలు, చిచ్చుబుడ్లు బాక్స్ 580 రూపాయలు ధరలు పలుకుతున్నాయి. ఇక బహిరంగ మార్కెట్లో అయితే పైన పేర్కొన్న వస్తువుల ధరలన్నీ నోటికి వచ్చినట్లుగా చెబుతున్నారు. డిసి ఎంఎస్‌లో ఒక కుటుంబానికి సరిపడా బాణాసంచా కొనుగోలు మూడు వేల రూపాయలు బిల్లు అయితే రిటైల్ మార్కెట్లో 5000 రూపాయలు బిల్లు అవుతోంది. ఇప్పటికైనా ధరల నియంత్రణ అధికారులు స్పందించి రిటైల్‌మార్కెట్లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాసంఘాలు పోరాడాలి

(1వ పేజీ తరువాయి)

పోరాటాలు వారికి అండగా నిలబడిన తీరును, సీపీఐ సుదీర్ఘమైన చరిత్రను అందరికీ తెలియచేయాలన్నారు. పార్టీ సభ్యత్వం మరింత పెంచి త్వరగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మిరియాల శివ, మిర్యాల లక్ష్మణరావు, మిరియాల వంశీ, కారం రాజమ్మ, మిరియాల సీతయ్య, మిర్యాల భరత్, మిరియాల ముత్యాలరావు, కారం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఎత్తున ఉద్యమించాలి

(1వ పేజీ తరువాయి)

ఇళ్లకు కూడా రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నవంబర్ 22వ తేదీన సత్తెనేటిపల్లిలో జరగనున్న కౌలు రైతుల, ఎస్సీ సొసైటీల జిల్లాస్థాయి సదస్సుకు సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జమలయ్య, రాష్ట్ర రైతుసంఘం నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ తాతారావు, దొండపాటి చిట్టిరాజు, దీపాటి గంగాచలం, పుల్లెల ఆనంద్, దొండపాటి, నరసింహారావు, వై వెంకట్, దొండపాటి. చంద్రమోహన్, గేదెల తిరుపతి, ఎడ్ల విజయరత్నం, గేదెల చిన్నిబాబు, దీపాటి సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐసీఐసీఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్

(1వ పేజీ తరువాయి)

నెట్వర్క్ ఆసుపత్రి యజమాన్యాలతో సమావేశం నిర్వహించి విధివిధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో, జూనియర్ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు అనారోగ్యం పాలైన సందర్భంలో నర్సులు ప్రాథమిక చికిత్సలు నిర్వహించి వారి తల్లిదండ్రులకు అప్పగిస్తున్నారని, తల్లిదండ్రులు పిల్లల అనారోగ్య పరిస్థితులను చూసి చలించి పోయి ఆర్థిక స్తోమత లేకపోయినా ఆసుపత్రిలో వైద్య సేవలు ఇప్పించి ఆర్థికంగా ఇబ్బందులు పాలవుతున్నారన్న దృష్ట్యా వసతి గృహాలు జూనియర్ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థుల వివరాలను నెట్వర్క్ ఆసుపత్రులకు మ్యాపింగ్ చేస్తూ వారి డేటాను ఆన్లైన్లో పొందుపరచి అనారోగ్య పరిస్థితులలో సమీప నెట్వర్క్ ఆసుపత్రులకు చేసిన మ్యాపింగ్ ఆధారంగా చేరుకొని వైద్య సేవలను పొందవచ్చునని వీరి డేటా ఆధార్ ఆధారంగా ఆసుపత్రి యాజమాన్యం వారికి నిర్వహి ంచిన చికిత్సలకు సంబంధించినకే సీటు అనుబంధంగా వైద్య చికిత్సల నిర్వహణ బిల్లులను ఇన్సూ రెన్స్ కంపెనీ వెబ్సైట్లో పొందు పరుస్తారని ఆయా బిల్లులను ఐసిఐసిఐ లాంబార్డ్ కంపెనీ ప్రతినిధులు ధ్రువీక రిస్తూ బిల్లుల సంబంధించిన నిధులను నెట్వర్క్ ఆసు పత్రులకు చెల్లించే విధానాన్ని తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ అధికారి శ్రీనివాసు, జిల్లాలోని వివిధ ఏరియాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, డిసి హెచ్ఎస్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం

(1వ పేజీ తరువాయి)

జరిగిందన్నారు. ఇందులో భాగంగా 213 మంది రైతులకు 253 ధాన్యం కొనుగోలు కూపన్లకు సంబంధించి రు. 4.25 కోట్ల రూపాయలు జమ చేసామన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను అధికారుల అధ్యయనం చేసి ఆయా రైతులను అప్రమత్తం చేసి ఏ రోజు ఎక్కడ ధాన్యాన్ని సేకరిస్తున్నామని ముందస్తు విధానాన్ని ప్రకటించాలన్నారు. ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి ముందస్తుగానే ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామనే అంచనాల మేరకు గన్నీ బ్యాగులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 117 కష్టమైజ్డ్ రైస్ మిల్లులను ధాన్యం కొనుగోలు ప్రక్రియకు అనుసంధానం చేసామన్నారు. ఇందులో 69 మిల్లర్స్ బ్యాంక్ గ్యారంటీలను సమర్పించడం జరిగిందన్నారు. మరో 48 రైస్ మిల్లర్స్ బ్యాంక్ గ్యారంటీని చెల్లించాల్సి ఉందన్నారు. బ్యాంక్ గ్యారంటీ చెల్లించని రైసుమిల్లులకు ధాన్యాన్ని పంపడం జరగదని, ఎప్పటికీ చెల్లించి అనుసంధానమైన రైస్ మిల్లర్లకే పంపించడం జరుగుతుందన్నారు. ఇది గుర్తించి మిగిలిన రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీలను చెల్లింపులు చేసి నివేదికను సమర్పించాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ రైతులకు అవసరమైన టార్పలియన్లు, గన్నీ బ్యాగులు ఆయా రైతు సేవా కేంద్రాల వారీగా సిద్ధం చేసుకోవాలన్నారు. ఒకేసారి వరి కోతలు కోయ కుండా ముందస్తు కార్యాచరణతో ఎప్పుడు ఎక్కడ కోతలు కోయాలన్నది మండల అగ్రికల్చర్ అధికారి ముందుగానే గుర్తించి రూట్ మ్యాప్ ని సిద్ధం చేసుకోవాలి సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థల గోడౌన్ ల పై అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి ఆర్. శ్రీరాములు నాయుడు, డిఎం సివిల్ సప్లై టి. రాధిక, డీఎస్ఓ జేవీఎస్ ప్రసాద్, డీఎస్ఓ ఎస్.మాధవరావు, డి టి ఓ జి.సురేష్, ఏడి మార్కెటింగ్ ఎం సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం సుందరీకరణ

(1వ పేజీ తరువాయి)

రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డితో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భీమవరం కేంద్రంగా పశ్చిమగోదావరి జిల్లా ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు పూర్తయిందన్నారు. జిల్లా కేంద్రంగా ఒక ప్రత్యేక రూపును సంతరించుకొనేలా భీమవరం పట్టణాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే చిన్న చిన్న సుందరీకరణ పనులను చేపట్టి పూర్తి చేశామన్నారు. ఇప్పుడు పెద్ద ఎత్తున భీమవరం పట్టణం సుందరీకరణ పనులను చేపట్టి పట్టణ రూపురేఖలను మార్చేదిశగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఈరోజు జరిగిన సమీక్షలో ఏ ప్రదేశాల్లో ఏమి ఏర్పాటు చేయాలి, డిజైన్లు, టెండర్ల ఖరారు, ఏజెన్సీల గుర్తింపు తదితర విషయాలపై సమీక్షించామన్నారు. షాపు యజమానులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ఈ విధంగా చేస్తే అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ ఒకటో తేదీ నుండి క్యారీ బ్యాగుల నిషేధాన్ని అమల్లోనికి తీసుకురానున్నట్లు తెలిపారు. వాటి స్థానంలో కాగితం, క్లాత్, జ్యూట్ బ్యాగులు మాత్రమే వినియోగించాలని సూచించారు.

పెన్షన్ల పంపిణీలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : ఎంపీడీఓ శ్రీలక్ష్మి

విశాలాంధ్ర - గణపవరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్.టి.ఆర్ భరోసా నవంబర్ నెల పెన్షన్ల పంపిణీలో పంచాయతీ,రెవెన్యూ, సచివా లయ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుని జాప్యం లేకుండా సకాలంలో పెన్షన్ దారులకు అందజేయాలని సిబ్బంది అలసత్వం చేస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో ఆర్.బేబీ శ్రీలక్ష్మి బుధవారం అన్నారు. పెన్షన్లు సకాలంలో అంది చేందుకు కలెక్టర్, డి.ఆర్. డి.ఏ పిడి సూచనలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలియజేశారు.అక్టోబర్ 31 తేదిన దీపావళి పండుగ సందర్భంగా పెన్షన్ అమౌంట్లను 30వ తేదీన బ్యాంకు నుండి తీసుకోవాలని అన్నారు.ఒకటవ తేదీన ఉదయం 6 గంట లకు పెన్షన్ల పంపిణీ జరగాలని ఎంపీడీవో ఆదేశించారు. పెన్షన్ పంపిణీలో అలసత్వం వహిస్తే సంబంధిత సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నవంబర్1 వ తేది నే దాదాపు 100% పెన్షన్ పంపిణీ పూర్తి చేయాలి అన్నారు.ఏదైనా కారణం చేత ఒకటో తేదిన తీసుకోనివారికి నవంబర్ 2న ఇస్తామన్నారు.

టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : దీపావళి పండుగ సందర్భంగా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఏలూరు కలెక్టరేట్‌లో 9491041428 నెంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు.ఈ అత్యవసర కంట్రోల్ రూమ్ ఈనెల 31వ తేదీ వరకు నిర్వహించబడుతుందన్నారు. ఎక్కడైనా, ఏవైనా ప్రమాదాలు సంభవిస్తే కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలన్నారు. సంబంధిత సిబ్బంది ఆ సమాచా రాన్ని ఆయా తహశీల్దార్లకు వెంటనే తెలియజేయాలన్నారు. దీపావళి పండుగ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండి క్రాకర్స్‌కు సంబంధించిన అత్యవసర కేసులపై తక్షణమే స్పందించాలన్నారు.బాణాసంచా సామగ్రి విక్రయించే దుకాణాల వద్ద అవసరమైన అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. దుకాణాలు నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసిందీలేనిది ఆర్డిఓలు నిర్ధారించుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత విషయాలపై సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి రెవెన్యూ సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర- పాలకోడేరు : వారం రోజుల నుండి పాలకోడేరు మండలంలో జరుగుతున్న రెవెన్యూ రీ సర్వే గ్రామసభ బుధవారం పాలకోడేరు మండలం మోగల్లు గ్రామంలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం వరకు గ్రామ సర్పంచ్ మల్లిపూడి కృష్ణకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు విచ్చేసిన మండల తహశీల్దారు నడుంపల్లి భారతి విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని రెవెన్యూ భూ సంబంధిత సమస్యలకు ఈ రీసర్వే పరిష్కారం చూపుతుందని, వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత వరకు ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ ఈ సర్వే సదస్సులో 65 అర్జీలు వచ్చాయని వాటన్నింటికీ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో మండల రెవెన్యూ అధికారి కె రాఘవ మూర్తి రాజు, మండల సర్వేయర్ సిహెచ్ శ్రీనివాసరావు, సచివాలయ సెక్రటరీ సుజాత, గ్రామ రెవెన్యూ అధికారులు పంపన సురేష్, ప్రసాద్, గ్రామ సర్వేయర్ ఎం మనోజ్, లలిత,కూటమి నాయకులు కొత్తపల్లి వెంకట సత్య సూర్యనారాయణ రాజు, సాంబ్రాణి సత్య శ్రీ సంకురుడు, వెలగల రాజశేఖర్ రెడ్డి, సాంబ్రాణి శ్రీనివాస పెంటారా వు, సచివాలయ సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని కూటమి పార్టీల నాయ కులు పేర్కొన్నారు. మండలంలో బయ్యన గూడెం గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ పాఠశాల వద్ద కూటమి పార్టీల నాయకులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఒక మొక్కను పెంచాలని, పాఠశాలల వద్ద, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలను తప్పనిసరిగా పెంచాలని, మొక్కలను పెంచడం వలన పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, మద్దు. తేజ, బాలం. నరేష్, నులకని .శ్రీను, ఆనెం .నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో. దీపావళి వేడుకలు

విశాలాంధ్ర - ఏలూరు : స్థానిక బాలాజీ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా విద్యార్థులు కృష్ణునిలా సత్యభామల వేషధారణ అందరిని అలరించారు. నర కాసురుని వధ దీపావళి పండుగగా జరుపుకుంటారని ప్రధానోపాధ్యా యులు వివరించారు. దీపావళి అనగా దీపాల వరుస అని వెలుగు జ్ఞానానికి ప్రతీక అని విద్యార్థులకు వివరించారు... ఈ కార్యక్రమంలో విద్యార్థులు గోపికలుల, సత్యభామల, శ్రీకృష్ణుల అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సు పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం నూజి వీడు క్యాంపస్ లోని శ్రీకాకుళం విద్యార్థులకు కృత్రిమ మేధస్సుపై ఆర్జీయూకేటీ ట్రె నింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఎస్కేఎల్ఎం అవగాహన సదస్సు నిర్వహించింది. ఈ సంద ర్భంగా ఇండి యన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ బెంగళూరుకు చెందిన ప్రొఫెసర్ విరాజ్ కుమార్ జనరేటివ్ ఏఐ యొక్క విశిష్టత, దాని ప్రయోజనాలు వివరించ డంతోపాటు, చాట్ జిపిటిని సులభతరంగా ఉపయోగించే విధానం గురించి కూడా తెలిపారు. సదస్సు నిర్వహణపై డైరెక్టర్ కెవిజిడి బాలాజీ, సెంట్రల్ డీన్ శ్రావణి, ఏవో ముని రామకృష్ణ, డీన్ మోహన్ కృష్ణ చౌదరి, అసోసియేట్ డీన్, చిన్నారావు, డిప్యూటీ ఏవో ఎస్ సతీష్, టి ఎన్ పి సి ఇంచార్జ్ సిహెచ్ సతీష్ కుమార్, ఆర్జీయూకేటీ నూజివీడు రిజిస్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర, సివిల్ ప్రొఫెసర్ గోపాలరావు, ఫైనాన్స్ ఆఫీసర్ నాగార్జున దేవి హర్షం వ్యక్తం చేశారు.

పది రూపాయల బిళ్లలు తప్పనిసరిగా తీసుకోవాలి

కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలను అనుసరించి పది రూపాయల బిళ్లలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. పలు దుకాణాల వారు పది రూపాయల బిళ్ళలు తీసుకోవడం లేదని సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు కలెక్టర్‌కు విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ చెల్లుబాటు లో ఉన్న పది రూపాయల బిళ్ళలు తీసుకోకపోతే చిల్లర సమస్య తలెత్తుతుందన్నారు. బ్యాంకుల ద్వారా, మీడియా ద్వారా పది రూపాయల బిల్లల చెల్లుబాటును ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలన్నారు. ప్రజల్లో, దుకాణదారులలో పది రూపాయల బిళ్ళలు వాడకంలో ఉన్న అపోహలను తొలగించాలన్నారు. ప్రజలను చైతన్య పరిచేందుకు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలన్నారు. అలాగే ఇటీవల కాలంలో కలెక్టర్ సమస్యల పరిష్కార ఫోన్ నెంబర్ ద్వారా కామవరపుకోట మండలం లో ఉన్న ఎండు చెట్లను తొలగించడం, సౌత్ సెంటర్లోని ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ పనులను పూర్తి చేసినందుకు కలెక్టర్, టీమ్ మెంబర్స్ కు సహాయ పౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు కృతజ్ఞతలు తెలియజేశారు.

నేటి నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ అమలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : నేటి నుండి ఉచిత గ్యాస్ పంపిణీ పథకం ప్రారంభిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. కొయ్యలగూడెంలోని ఆమె నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానంలో భాగంగా ప్రతి సంవత్సరం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు అందుకు దీపావళి నుంచే ఈ కానుక అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించినట్లు ఆమె తెలియజేశారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించినట్లు ఆమె తెలిపారు . గత ప్రభుత్వం లో పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన గాడిలో పెట్టడమే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆమె అన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణానికి మహిళలందరికీ అందించనున్నట్లు ఆమె తెలిపారు నేటి నుంచి అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు . కొయ్యలగూడెంలోని అభివృద్ధి పనులకు సంబంధించి ఒక దస్త్రం రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందించనున్నట్లు ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి దృష్టిలో కూడా కొయ్యలగూడెం అభివృద్ధి విషయాల గురించి చర్చించనున్నట్లు ఆమె తెలియజేశారు.

ఉన్నత పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - లింగపాలెం : సిపిఎస్ రద్దు చేసి నెలవారి ప్రమోషన్ల ప్రక్రియను పునరుద్ధరించాలని పిఆర్టీయు ఏలూరు జిల్లా అధ్యక్షులు పువ్వుల. ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. లింగపాలెం మండలంలోని ధర్మాజీగూడెం బాలికల, కలరాయన గూడెం, రంగాపురం, సింగగూడెం,కొత్తపల్లి గోకవరం ఉన్నత పాఠశాలలోపి.ఆర్.టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ల నియామకం చేపట్టాలని, పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయుల స్థానంలో తక్షణమే ఉపాధ్యాయులను నియమించాలని ఏకోపా ధ్యాయ పాఠశాలలను గుర్తించి ఆయా పాఠశాలల్లో విద్యా వాలంటీర లను తక్షణమే నియమిం చాలని కోరారు. ఉపాధ్యాయుల బోధనేతర పనులను రద్దు చేయాలని పెండింగులో ఉన్న డీఏలు ప్రకటించాలని ఈయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు నిరుపయోగంగా ఉన్నాయని వాటిలో లోపాలను సవరించి అన్ని వ్యాధులకు రాష్ట్రం లోని అన్ని హాస్పిటల్స్‌లో ఉచితంగా వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వి.వి సుబ్బారావు, మండల అధ్యక్షులు కే. సూర్య నారాయణ, పి రంగారావు, బెజవాడ ధర్మారావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండలానికి 33 మినీ గోకులాలు మంజూరు

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలానికి 33మినీ గోకులాలు(పశువుల షెడ్లు) మంజూరైనట్లు మండల అభివృద్ధి అధికారి ఎస్ వెంకటేశ్వర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 33 మినీ గోకులాలు మంజూరు కాగా ఒక్కో గోకులం నిర్మాణానికి రూ.2.30 లక్షలు కాగా రూ. 23వేలు రైతు వాటా చెల్లించాలని మిగిలిన రూ. 2.07 లక్షలను ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వాలు పందిరి ఆకారంలో 10మీటర్లు పొడవు 10మీ వెడల్పుతో 10అడుగుల ఎత్తు ఉండేల షెడ్డు నిర్మించాలన్నారు. ఆసక్తి ఉన్న రైతులు మండల పశు వైద్యాధికారి కె కోటేశ్వరరావును సంప్రదించాలని ఆయన తెలిపారు.

యుబిఐలో పొదుపు దినోత్సవం

విశాలాంధ్ర -భీమవరం: పొదుపు భవిష్యత్‌లో ఒక మలుపు అని, పొదుపు లేని జీవితం వ్యర్థమని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమవరం మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ నిర్మల జ్యోతి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జాతీయ పొదుపు దినోత్సవాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమవరం బ్రాంచ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల జ్యోతి మాట్లాడుతూ బాలికలు, మహిళలు ఎక్కువ శాతం పొదుపు విషయంలో జాగ్రత్తలు వహిస్తారని, జీవితానికి పొదుపు లేనిదే అదుపు లేకుండా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ బాల్యం నుంచి చిన్నారులు పొదుపు చేయాలని, అలా చేస్తే పై చదువులకు ఈ పొదుపు ఎంతో సహకరిస్తుందని అన్నారు. అనంతరం మూడు పాఠశాలల్లోని 21 మంది విద్యార్థులకు పొదుపు అంశంపై పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యా సామాగ్రి అందచేశారు. కార్యక్రమంలో సర్ సివి రామన్ స్కూల్ ప్రిన్సిపల్ పెండ్యాల సరిత, నేదునూరి రాధ, శైలజ, కే పార్వతి, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ హోమ్‌కు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని ప్రయత్నం సొసైటీ క్లబ్ ఆధ్వర్యంలో నిట్ హాస్టల్ ఆఫీసుకి చెందిన సీనియర్ అసిస్టెంట్ వెంకట దినేష్ సౌజన్యంతో తణుకులోని ఎన్టీఆర్ పార్క్ దగ్గరున్న జిఎస్‌సి చిల్డ్రన్స్ హోమ్‌కు ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేశారు. బీటెక్ తృతీయ, నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. వీరిని నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి,డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ జీవి వీరేష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.వారు మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువులో రాణించడంతోపాటు సేవా కార్యక్రమాలను నిర్వహించటం శుభపరిణామమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు కె.జగదీష్, బి.రామకృష్ణ, ఎస్.యామిని, పి.కృష్ణప్రియ, వేదాంతి, అభిషేక్ పాల్గొన్నారు.

కల్లాలలోనే ధాన్యం నాణ్యతను నిర్ధారించాలి

విశాలాంధ్ర- ఏలూరు: జిల్లాలో రైతులు,కౌలు రైతులు పండించిన ధాన్యాన్ని కల్లాలలోనే క్వాలిటీ నిర్ధారణ చేసి మిల్లర్లకు తరలించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నాయకులు వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కు పౌర సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించి రైతుల ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు. జెడిని కలిసిన వారిలో ఏపి కౌలు రైతు సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ను వెంకట్రావు, కార్యదర్శి దొంత కృష్ణ,సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,రైతు సంఘం జిల్లా నాయకులు వరప్రసాద్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు జెడితో మాట్లాడుతూ కౌలు రైతులకు, రైతులతో సంబంధం లేకుండా కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇప్పించాలని, కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని వారు డిమాండ్ చేశారు .రైతులు పండించిన దాన్యమును ఆరబెట్టుకొనుటకు టార్పాల్స్‌ను వ్యవసాయశాఖ సరఫరా చేయాలని కోరారు.

మహాసభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయిస్,(మేడ్) ఫర్ యూనిటీ రాష్ట్ర 7వ మహాసభను మాదిగ సోదరులంతా విజయవంతం చేయాలని ఏలూరు జిల్లా మేడ్ అధ్యక్షులు లాగు జయరాజ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, విగ్రహాల వద్ద బుధవారం మేడ్ ఫర్ యూనిటీ రాష్ట్ర ఏడవ మహాసభ కరపత్రాలను అసోసియేషన్ సభ్యులు విడుదల చేశారు. ముందుగా బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ దళిత ఉద్యోగులు ఆత్మగౌరవ పోరాటాలలో, అసమానతలు, అవమానాలు, అణిచివేతలకు గురి అవుతున్నారని, అందుచేత ఇలాంటి పరిస్థితులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని బలపరుస్తూ మేడ్ మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయిస్ ఏపీ, విజయవంతంగా ముందుకు నడుస్తుందని, దళిత ఉద్యోగుల నిరంతర సేవకు పునరాంకితమవుతుందని ఆయన తెలిపారు. వచ్చేనెల తొమ్మిదవ తేదీ శనివారం ఆంధ్ర రాష్ట్రం గుంటూరులో జేడీ శీలం హాల్ ఏసీ కాలేజీ నందు ఏడవ మహాసభ నిర్వహిస్తున్నామని ఈ మహాసభకు దళిత సోదరులంతా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొక్కిరిపాటి. మధు, పోలవరం నియోజకవర్గం అధ్యక్షులు కున పొము. సూర్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మిర్యాల రవి, కునపొము. రాజారత్నం, బొబ్బర. చిట్టిబాబు, ప్రత్తిపాటి. కన్నబాబు, సొంగ .రవి, గంది పోము. వెంకటరావు, జాలాది. మధు, వసంతాటి .రామారావు, పాటిబండ్ల. వెంకట్రావు, మేడ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి

విశాలాంధ్ర - భీమవరం: రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి తెలిపారు. భీమవరం పట్టణం బలుసుమూడి 29, 30, 31, 32 వార్డులలో టిడిపి సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ 100 రూపాయలతో టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల ప్రమాద భీమా నష్టపరిహారం, సంబంధిత కుటుంబ సభ్యులకు విద్యా,వైద్య, ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని వివరించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ పామర్తి వెంకటరామయ్య, క్లస్టర్ ఇంచార్జ్ భూపతిరాజు బుజ్జిరాజు, వార్డ్ కమిటీల అధ్యక్షులు వీరమల్లు వెంకటరమణ, పొట్రు రాంబాబు, పులూరి పూర్ణ చంద్రజోషి,బొక్క శ్రీనివాస్, తలుపూరి బాలయ్య, కొడవలి సత్యనారాయణ, మరపట్ల శ్యాంబాబు, ఎండి ఫిరోజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

రావాల్సిన రాయితీలు సకాలంలో అందిస్తాం : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఉద్యోగులకు పదవీ విరమణ సమయంలో ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్, అదనపు ఎస్పి నక్కా సూర్య చంద్రరావు చెప్పారు. ఏలూరు జిల్లాలో కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్లో ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న మూడవత్ బాలు నాయక్ బుధవారం పదవీ విరమణ పొందడంతో ఈ మేరకు ఎస్పీ, అదనపు ఎస్పీ, ఏఆర్ అదనపు ఎస్పీ లు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో బాలు నాయక్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిషోర్ మాట్లాడుతూ ఏవిధమైన రిమార్కులు లేకుండా పదోన్నతులు పొంది ఉద్యోగ నిర్వహణ చేయడం అనేది భగవంతుని ఇచ్చిన వరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్.సూర్య చంద్ర రావు, వివిధ ప్రాంతాలలో కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ అధికారులు, బాలునాయక్ కుటుంబసభ్యులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

నాగళ్లమూడి సేవలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర -భీమవరం: 33 సంవత్సరాలు ప్రభుత్వ సేవలు అందించిన అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీరు నాగళ్ళమూడి వెంకటేశ్వర్లు అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా పౌరసంబంధాల అధికారి టి.నాగేశ్వరరావు అన్నారు. కలెక్టరేటు ప్రాంగణంలోని డి పి ఆర్ ఓ కార్యాలయంలో పనిచేసి పదవి విరమణ చేసిన అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాగళ్ళమూడి వెంకటేశ్వర్లు పదవి విరమణ అభినందన సభకు డి పి ఆర్ఓ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార శాఖలో 33 సంవత్సరాలు సేవలందించి అందరికీ ఆదర్శంగా నిలిచారని నిబద్ధతతో పనిచేసిన ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. 1992వ సంవత్సరంలో ఏలూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీరు కార్యాలయంలో రేడియో టెక్నీషియన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు అనంతరం కాకినాడ, రాజమండ్రి కార్యాలయాలకు రేడియో టెక్నీషియన్ గా బదిలీ అయ్యారు. తదుపరి రాజమండ్రి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీరు కార్యాలయంలో అసిస్టెంటు ఇన్ఫర్మేషన్ ఇంజనీరుగా పదోన్నతి పొందారు. అక్కడనుండి అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీరుగా ఏలూరుకు పదోన్నతి పొంది బదిలీపై వెళ్లారు. అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీరుగా రాజమండ్రి, కాకినాడలో బాధ్యతలు నిర్వహించారు. జిల్లా విభజన అనంతరం భీమవరం డి పి ఆర్ ఓ కార్యాలయమునకు బదిలీపై వచ్చిన అసిస్టెంటు ఇన్ఫర్మేషన్ ఎన్.వెంకటేశ్వర్లు నేడు స్వచ్ఛంద పదవీ విరమణ అయ్యారు. 33 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని ప్రభుత్వానికి సేవలు అందించిన యన్.వెంకటేశ్వర్లుకు సమాచార శాఖ అధికారి టి. నాగేశ్వరరావు, సిబ్బంది సత్కరించి, జ్ఞాపికను అందించి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంటు కె.సత్యనారాయణ రాజు, పబ్లిసిటీ అసిస్టెంటు చించిలి శ్రీనివాస నెహ్రూ, ఆర్.ఎ డి.సోమ రాజు, సిబ్బంది పి.వీరభద్రం, జె.రాజేష్ బాబు, రెడ్డి వైశాలి, పి.వై.రత్నాకర్, తదితరులు వెంకటేశ్వర్లకు అభినందనలు తెలిపారు.

ఎస్సీల భూములపై ఆగడాలను అడ్డుకోండి...

విశాలాంధ్ర - చాట్రాయి : చీపురుగూడెం గ్రామంలో ఎస్సీల భూములపై అటవీ భూములపై రోజురోజుకు బొట్టు లక్ష్మణరావు ఆగడాలు పెచ్చ రెల్లిపోతున్నాయని, నేను అధికార పార్టీ మంత్రికి నేను ఎంతచెప్తే అంత , అటవీ భూమి నాకు ఎప్పుడో ఆన్లైన్ అయింది. నా దగ్గర భూమి రికార్డులు ఉన్నాయి అంటూ బెదిరిస్తూ మేము విత్తనాలు పెట్టించిన మొక్కజొన్న చేను మొత్తం దున్నించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేసిన వైనమిది. చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామం అత్యధిక శాతం ఎస్సీలు, బీసీలకు నిలయమైన గ్రామం ఇటీవల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి పూర్వం రోజుల నుండి ఎస్సీ బీసీ కుటుంబాల వారు అడవి కొట్టుకుని సాగు చేసుకుంటున్న భూములను పోవడానికి ఆక్రమించుకోవడానికి ఒక పథకం ప్రకారం బీద కుటుంబాల వారిని భయపెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు మంత్రి సారథి గారు చీపురుగూడెం లో పెద్ద మీటింగ్ పెట్టి ఎస్సీ ,బీసీలకు , పెద్ద పాలేరు లా పని చేస్తానని పెత్తందారీ విధానం భూస్వామి జమీందారీ విధానాలు ఇక సాగనివ్వనని తొలిసారి మా గ్రామంలో హామీ ఇవ్వడంతో తామంతా నమ్మి ఓట్లు వేశామన్నారు. బీసీ నాయకుడుని గెలిపించుకున్నామన్నారు. ఈరోజు అనగా బుధవారం ఉదయం గ్రామంలోని ఆర్ఎస్ నెంబర్ 645లో సుమారు 25 సంవత్సరాల నుండి ఎస్సీ సామాజిక తరగతి కుటుంబాల వారు అటవీ భూమి సాగు చేసుకుని జీవిస్తున్న భూమిలో శ్రీకాంత్, భీమయ్యలు దుక్కి దున్నించి బోదెలు తోలించి నుంచి విత్తనాలు పెట్టిన భూములు బొట్టు లక్ష్మణరావు తన కొడుకుని ట్రాక్టర్ ఇచ్చి పంపించి విత్తనాలు పెట్టిన భూమిని దౌర్జన్య పూర్వకంగా దున్నిచారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మణరావు ఆగడాలను అడ్డుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి : డీఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ప్రజలు సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్ సూచించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని 1930 గాని తెలియజేయాలని చెప్పారు. యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్ సైబర్ సెక్యూరిటీ అనే అంశాలపై సిఆర్రెడ్డి పీజీ కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు డియస్పి డి.శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యా సంస్థలలో చదువుచున్న విద్యార్థులను వేదిస్తున్న జటిల సమస్య ర్యాగింగ్ అని చెప్పారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులపై పెత్తన సాధించడానికి దీనిని ఉపయోగిస్తున్నారని, ర్యాగింగ్ ఒక విష సంస్కృతి అని, దీని వలన విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని హితవు పలికారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రావణ్ కుమార్, ఏలూరు మహిళ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం.సుబ్బారావులను యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో, సర్ సిఆర్ఆర్ పిజి కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాస రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రామరాజు, పిజి కళాశాల డైరెక్టర్ డాక్టర్ విలియమ్స్.బాబు యలమర్తి, ఎంబిఏ డైరెక్టర్ డా.రంగు శ్రీనివాసరావు, సిబిఐఈ మరియు ఈడిసి కో-ఆర్డినేటర్ డాక్టర్ తేర రాజేష్, కార్యక్రమ కో- ఆర్డినేటర్ యం. ఉపేంద్ర అధ్యాపకులు డా. వై సౌజన్య, పాలి హేమంత్ సుబ్బారావు, వి శ్రీనివాసరావు, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా. జి.రాము, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పథకాలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: రైతులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి సుమలత తెలిపారు. మండలంలోని తిరుమల పేట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నూతన సాంకేతిక వ్యవసాయ పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలిపారు. కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డు కలిగి వుండాలని అన్నారు. ఉద్యాన పంటల సబ్సిడీ, వ్యవసాయ పనిముట్లు, మల్చింగ్ షీట్స్, ఎరువులు, విత్తనములు తదితర అంశాలపై రైతులతో చర్చించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మినారాయణ, సచివాలయం, రైతు సేవా కేంద్రం సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

దళారి కంపెనీల విషయంలో జాగ్రత్త

సీడ్ మొక్కజొన్న రైతులకు సూచనలు...

విశాలాంధ్ర: లింగపాలెం: మొక్కజొన్న పండించే రైతులు కంపెనీ దారుల నుంచిజాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు.కొన్ని కంపెనీలకు గుర్తింపు లేదని అటువంటి వారు రైతులను మభ్యపెట్టివిత్తనాలను సరఫరా చేస్తున్నారని ఈయన వివరించారు.అటువంటి దళారీ కంపెనీల మాయమాటలను నమ్మొద్దని తెలిపారు. దళారి కంపెనీల వల్ల రైతులు నష్టాలు పాలవుతున్నారని నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయకపోవడం వల్ల సీడ్ మొక్కజొన్న పండించే రైతులు నష్ట నష్టపోతున్నారని అన్నారు.నాణ్యమైన విత్తనాలను ఆథరైజ్డ్ కంపెనీల ద్వారా తీసుకోవాలని కోరారు.దళారీల ప్రమేయాన్ని పూర్తిగా నివారించాలని దీనికోసం రైతులు సహకరించాలని అన్నారు.పొలం పిలుస్తుంది కార్యక్రమం ధర్మాజీగూడెం, కలరాయన గూడెంలో జరిగింది.ఈ కార్యక్రమంలో సీడ్ మొక్కజొన్న పండించే రైతులకు అవగాహన కల్పించారు.మొక్కజొన్న పండించే రైతులు పంట పండించే విధానంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వరి తదితర పంటలకు సంబంధించి అధిక దిగుబడులు పొందేందుకు సూచనలు చేశారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట

విశాలాంధ్ర - బిక్కవోలు : సాగునీటి, మురికినీటి వ్యవస్థను చక్కదిద్ది రైతులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం అనపర్తి సావారంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సిరసపల్లి నాగేశ్వరరావు, ఒంటిమి సూర్య ప్రకాష్, తహసీల్దార్ అనిల్ కుమార్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటరుగా నమోదుచేయించుకోవాలి

విశాలాంధ్ర - అనపర్తి : ఎంతో విజ్ఞత కలిగిన పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేయించు కోవాలని నమోదుకు ఎటువంటి సహకారం కావాలన్నా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కూటమి నేతలు పూర్తి సహకారం అందిస్తారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పొలమూరు డిఎన్ఆర్ గ్రౌండ్స్‌లో నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలతో సమావే శమై ఓటర్ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), నియోజక వర్గ బీజేపీ ఇన్చార్జ్ ఎం శివరామకృష్ణంరాజు, ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

విశాలాంధ్ర-కపిలేశ్వరపురం : కపిలేశ్వరపురం మండలం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉపాధి హామీ పథకం లో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని గ్రామ సర్పంచులు ఆచంట సత్యనారాయణ, దాయం కావేరి శేఖర్ బాబులు అన్నారు. బుధవారం కపిలేశ్వరపురం మండలంలోని కోరిమిల్లి, కాలేరు, గ్రామ పంచాయితీల కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచులు అధ్యక్షతన జరిగిన ఉపాధి గ్రామ సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ రవి కిరణ్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరం సంబంధించి గ్రామాల్లో గుర్తించిన ఉపాధి హామీ పనుల ప్రణాళికను గ్రామ సభల్లో చదివి వినిపించారు. గ్రామ పరిధిలో చేపట్టబోయే మొక్కల పెంపకం, పంట కాలువలు, బోదెలు, చెరువులు, మట్టి రోడ్లు, తదితర వాటికి సంబంధించి కోరిమిల్లిలో రూ 58 లక్షల అంచనా వ్యయంతో 40 పనులు, కాలేరులో 48 పనులు, 45 లక్షల అంచనా వ్యయంతో పనులు, గుర్తించినట్లు ఆయా ఫీల్డ్ అసిస్టెంట్లు సుంకర సుబ్బారావు, కొత్తపల్లి క్రాంతి కుమార్‌లు తెలిపారు. ఈ పనుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఏపీఓ రవి కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, పెయ్యల యాకోబు, కాశీవిశ్వనాథం, ఉపాధి మెట్లు, కూలీలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తిక్కా తాయారు మృతికి సంతాపం

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు మండలం విజ్జేశ్వరం గ్రామ సర్పంచ్ తిక్కా శ్రీనివాస్ మాతృమూర్తి తిక్కా తాయారు ఇటీవల స్వర్గస్తులైనారు. విజ్జేశ్వరంలోని శ్రీనివాస్ కుటుంబాన్ని కలిసి సంతాపం తెలియచేసిన వైసీపీ నిడదవోలు మండల అధ్యక్షులు అయినీడి పల్లారావు, జడ్పీటీసి కొయ్యె సూరిబాబు, ఎంపీపీ భాగ్యలక్ష్మి దుర్గారావు, సర్పంచ్‌లు వెలగన నరేష్, ముప్పిడి చంద్రశేఖర్,నాగిరెడ్డి నాగదేవి సత్తిపండు, పులి మంతుల నాగదుర్గా రామారావు, పలువురు నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు.

కబడ్డీ క్రీడాకారులకు అన్యాయం

విశాలాంధ్ర - సామర్లకోట : ఉత్తమ ప్రతిభ కనబరిచిన కబడ్డీ క్రీడాకారులకు అన్యాయం జరిగిందని మండపేటలో నన్నయ్య యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ క్రీడాకారుల సెలక్షన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను పక్కనపెట్టి సెలక్షన్ కమిటీకి అనుకూలంగా ఉన్న కబడ్డీ క్రీడాకా రులను సెలక్షన్‌లో ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసమని మాజీ సీనియర్ జాతీయ కబడ్డీ క్రీడాకారులు కబడ్డీ అసోసియేషన్ నాయకులు కొండపల్లి శ్రీనివాస్, నిమ్మకాయల కిరణ్ కుమార్‌లు ఆరోపించారు. నన్నయ యూనివర్సిటీ సెలక్షన్ కమిటీలో కబడ్డీతో సంబంధం లేని వ్యక్తులు పివి నరసింహరాజు, మూర్తి, ప్రభాకర్, ఈ సెలక్షన్ కమిటీలో ఉండడం వల్ల నిజమైన కబడ్డీ క్రీడాకారు లకు అన్యాయం జరిగిందని వారు అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ మాకు జరిగిన అన్యాయంపై సెలక్షన్స్‌లో బాగా ఆడిన మమ్మల్ని ఎందుకు సెలక్షన్ చేయలేదని సెలక్షన్ కమిటీ వారిని అడిగితే మీ సర్టిఫికెట్లు మా దగ్గర ఉన్నాయి మీ పని మీరు చూసుకోండని సమాధానం ఇచ్చారని క్రీడాకారులు వాపోయారు. ఈ విషయంపై నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కూడా ఫిర్యాదు చేశామని అయినా ఇంతవరకు ఎటువంటి న్యాయము జరగలేదని నిజంగా ప్రతిభ కనబరిచిన మాకు న్యాయం చేయాలని క్రీడాకారులు అన్నారు. ఈ కార్యక్రమంలో సరోజ వాసు సీనియర్ కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

హార్బర్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర - రాజోలు : సఖినేటిపల్లి మండలం అంతర్వేది - పల్లపాలెం గ్రామంలో ఉన్న ఫిషింగ్ హార్బర్‌ను రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు కనీసం విద్యుత్ సదుపాయం కానీ మంచి నీటి సౌకర్యం కానీ లేవని, ఇతర ప్రాంతాల నుండి దాదాపు 300-400 బోట్లు ఇక్కడకి వస్తాయని ఎమ్మెల్యే కి వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో వీటికి పరిష్కార మార్గాలను చూపుతా అని మత్స్యకారులకి భరోసా ఇచ్చారు. ఆయన వెంట కూటమి నాయకులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఆలమూరు : ఏపీ వెటర్నరీ నాన్ గ్రాడ్యుయేట్స్ ఉద్యోగుల అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, పినపళ్ళ పశు వైద్యాధికారి, డాక్టర్ ఈదల శ్రీనివాసరావు ద్వితీయ కుమార్తె గాయత్రీ వివేక్ యుఎస్ఏలోని అట్లాంటాలో నివాసం ఉంటారు. ఆమె 25వ పుట్టినరోజు సందర్భంగా ఈదల శ్రీనివాసరావు ఆలమూరులోని సమీకృత బాలుర వసతి గృహ విద్యార్థుల సమక్షంలో తమ ఇంటి వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు దుప్ప ట్లను అందజేశారు. విద్యార్థులు ఈదల శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

ఉమెన్ క్రికెట్ ఎంపికలు ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల

విశాలాంధ్ర - రాజానగరం : మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని నియోజకవర్గ శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ అన్నారు. మండలంలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ నందు నన్నయ వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జరగనున్న వర్సిటీ ఉమెన్ క్రికెట్ టీమ్ సెలక్షన్స్ పోటీలను ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ బుధవారం ప్రారంభించారు. విశ్వ విద్యాలయ ప్రాంగ ణంలో జరిగిన ఈ పోటీలకు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అను బంధ కళాశాలల నుంచి మహిళ క్రికెట్ క్రీడాకారులు హాజరయ్యారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, స్పోర్ట్స్‌బోర్డ్ ఇన్‌ఛార్జ్ సెక్రటరీ, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, స్థానిక సీఐ ఎస్.పి.వీరయ్య గౌడ్ హాజరై క్రీడాకారులకు ఉమెన్ క్రికెట్ పోటీలలో ప్రతిభ కనభరచిన 15 మంది విద్యార్థులను విశ్వవిద్యాలయ జట్టుగా ఎంపిక చేసి నవంబర్ 15 నుండి మైసూర్‌లోని మైసూర్ వర్సిటీలో జరిగే సౌత్ జోన్ పోటీలకు పంపిస్తామని స్పోర్ట్స్ బోర్డ్ ఇన్‌ఛార్జ్ సెక్రటరీ, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ చైర్మన్, ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.ఎస్.దేవానంద్, యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు పాల్గొన్నారు.

మద్యం షాపులో నగదు చోరీ

విశాలాంధ్ర - గోపాలపురం : స్థానిక గోపాల పురంలోని బ్రాందీ షాపులో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడి 21 మద్యం ఫుల్ బాటిళ్ళు, రూ 15,600 నగదు అపహరించినట్లు ఎస్సై కే సతీష్ కుమార్ తెలిపారు. సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం యధా విధిగా షాపు నిర్వహించి రాత్రి సమయంలో తాళాలు వేసి ఇంటికి వచ్చినట్లు బ్రాందీ షాపు సూపర్వైజర్ అడపా ప్రకాశరావు తెలిపారు. బుధవారం ఉదయం నిర్ణీత సమయంలో షాపు ఓపెన్ చేయడానికి వెళ్లగా తాళాలు పగలగొట్టి ఉన్నాయని గుర్తుతెలియని దుండగులు తాళాలు పగలగొట్టి షట్టర్ తెరిచి మద్యం షాపులోని 21ఫుల్ బాటిల్స్, అందులో గల నగదు 15,600 దొంగిలించినట్లు ఫిర్యాదులో తెలిపాడు. సీసాల ఖరీదు రూ. 27,600 కాగా, నగదుతో కలిపి మొత్తంరూ.43200 చోరీ జరిగిందన్నారు.

నాణ్యమైన పొగాకునే ఉత్పత్తి చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: పురుగుమందు అవశేషాలు లేని నాణ్యమైన పొగాకు నే ఉత్పత్తి చేయాలని దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం నిర్వహణ అధికారి పి హేమ స్మిత పేర్కొన్నారు. దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం పరిధిలోని దేవరపల్లి మండలం బందపురంలో మంగళవారం సాయం త్రం పొగాకు రైతుల అవగాహన సదస్సులో ఆమె మాట్లా డారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు ఉత్ప త్తిలో ప్రధానంగా నారు ఎంపికలో శ్రద్ధ వహించాలన్నారు ఆరోగ్యకరమైన నారు ఎంపిక చేసుకొని పొగాకు నాట్లు వేసుకోవాలి అన్నారు ప్రతి రైతు విధిగా పొగాకు నాట్లు వేసే ముందు ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆమె పేర్కొన్నారు. పొగాకు బోర్డు నిర్ణయించిన విస్తీర్ణం కంటే ఎక్కువ విస్తీర్ణంలో పొగాకు ప్లాట్లు వేయవద్దని అన్నారు పొగాకు బోర్డు పరిమితులకు లోబడి పొగాకు ఉత్పత్తి చేయాలన్నారు పొగాకు బోర్డు విధించిన పరిమితి మేరకే పొగాకు ఉత్పత్తి చేయాలన్నారు.పి ఎస్ ఎస్ ప్రతినిధి రఘు మాట్లాడుతూ ఎన్ ఎల్ ఎస్ పొగాకు రైతులు పొగాకు బోర్డు నిర్దేశించిన మేరకే పొగాకు ఉత్పత్తి చేయాలన్నారు. మంచి నారు ఎంపిక చేసుకోవాలని సూచించారు రైతులలిగిన ప్రశ్నలకు వేలం నిర్వహణాధికారి హేమస్మిత ఐటీసీ ప్రతినిధి శ్రీధర్లు సమాధానాలు ఇచ్చారు ఈ సమావేశంలో పి ఎస్ ఎస్ కంపెనీ ప్రతినిధి సీతారామ రాజ బందపురం గ్రామానికి చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార చట్టంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - నిడదవోలు : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహనా సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సదస్సు లో పాల్గొన్న తహసీల్దార్ శ్రీ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయం నుండి సేవలు వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరూ అర్హులని అధికారులు అందుకు తగినట్టుగా పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. ప్రతి కార్యాలయంలో సేవలు పట్టిక ప్రదర్శించి అందుకు తగినట్టుగా పనిచేయాలన్నారు.ప్రతీ పౌరుడు సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలందరికి ఉపకరించే విషయాల పై సమాచారం అడిగి, ప్రభుత్వం అందించే పథకాల అమలు లో పారదర్శకత ఉండే విదంగా ఈ చట్టాన్ని ఉపయోగించు కోవాలని కోరారు. ఎంపీడీఓ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ అధికారులు కూడా ఈ చట్టం పై పూర్తి అవగాహనతో పౌరులు అడిగే సమాచారాన్ని తగిన సమయానికి అందించాలని, రికార్డ్స్ సక్రమంగా నిర్వహించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారిగుత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ పౌరులు ఈ చట్టాన్ని వ్యక్తి గత స్వార్థం కోసం, అధికారులను ఇబ్బంది పెట్టె ఉద్దేశం తో ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయరాదని కోరారు.

నేరాలకు యువత దూరంగా ఉండాలి

-ఆకతాయిలకు సీఐ కౌన్సిలింగ్

విశాలాంధ్ర - సామర్లకోట : యువత నేరాలకు దూరంగా ఉండి విలువైన జీవితాలను ఉన్నంతంగా తీర్చి దిద్దుకోవాలని సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్ అన్నారు. జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఖాళీగా తిరుగుతున్న ఆకతాయిలకు సిఐ కృష్ణ భగవాన్ బుధవారం కౌన్సిలింగ్ చేపట్టారు. ఖాళీగా ఉండటం వలన చెడు వ్యసనాలకు లోనవుతారని, చదువులో గానీ, ఏదైనా ఉద్యోగాలు, పనిలో గానీ నిమగ్నమై ఉండాలన్నారు. తల్లిదండ్రులకు భారంగా ఉండకుండా, వారికి చెడ్డపేరు తీసుకురాకుండా జీవించాలని సూచించారు. కళాశాలల వద్ద, పాఠశాలల వద్ద ఈవిటీజింగ్‌కు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా నేరాల్లో పోలీసు స్టేషన్‌కు వచ్చి కేసుల్లో ఇరుక్కుంటే జీవితాలు పాడావుతాయని కాబట్టి నేరాలకు యువత దూరంగా ఉండాలని హెచ్చరించారు. గంజాయి, నాటుసారా వంటి వ్యాసనాలకు లోనుకాకుండా తల్లిదండ్రుల మాట వింటూ మంచిగా జీవించాలని సిఐ యువతకు సూచించారు. అలాగే బాణాసంచా దుకాణాలకు దూరంగా ఉండి ప్రమాధాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని నేషనల్ ఇంటిగ్రిటీ డేగా జరిపారు. దీనిలో భాగంగా విద్యార్థులకు సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశభక్తి పై సెమినార్, వ్యాసరచన, యూనిట్ ఫర్ రన్ వంటి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హరేరామ్ కృష్ణ, డా. నాగేశ్వరావు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ డా. సుధామయి. ఎన్ ఎస్ ఎస్ వలంటీర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని రాజుపూడి గ్రామంలో ఆయుర్వేద దే నిర్వహించారు. పసుపు, ములగాకు, బచ్చలి, తిప్పతీగ, ఉత్తరేణి, వేప, పుదీనా, తులసి, నేల ఉసిరి, తమలపాకు, కలబంద, రణపాల, భృంగరాజ వంటి ఔషధ గుణాలు మొక్కల గురించి ఐసిడిఎస్ సిబ్బంది బాలింతలకు, గర్భిణీలకు వివరించారు. పసుపు బరువు తగ్గేందుకు యాంటి బైటిక్‌గా ఉపయోగ పడుతుందని, తిప్ప తీగ దగ్గు, జలుబు, గవద బిళ్ళలు, శ్వాస కోశ సంబంధ వ్యాధులు నివారణకు ఉపయోగపడుతుందన్నారు. ఉత్తరేణి కఫము, నొప్పులు, గజ్జి, కుష్టు వ్యాధులు నివారిస్తుందన్నారు. అలాగే రణపాల 60 వ్యాధులను నివారిస్తుందని, ముఖ్యంగా మూల శంఖ వ్యాధిని నయం చేస్తుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు శ్రీలక్ష్మి, సుబ్బలక్ష్మి, కృష్ణవేణి తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

దీపావళి సామగ్రి దుకాణాలకు అనుమతులు

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా దీపావళి సామాగ్రి దుకా ణాలకు అనుమతులు మంజూరు రఘుదేవపురం 5, సీతానగరం 7, బొబ్బిల్లంక 1, మిర్తిపాడు 1 చప్పున 14 దీపావళి సామాగ్రి దుకాణాలకు అధికారులు అనుమతులు మంజూరు చేశారు. ఈ దుకాణాల అన్ని ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలు ప్రకారం జరపాలని ఆదేశాలు జారీ చేశారు.

ప్రకటన



బలసాడి అప్పాయమ్మ

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, డోర్.నెం. 12-3, కొత్తపాలెం, బ్రహ్మసమేద్యం గ్రామ కాపురస్తులు బలసాడి కామేశ్వరరావు కుమారుడు తులసీ భైరవస్వామి వ్రాయించి ఇచ్చిన ప్రకటన. నా తల్లిగారైన **బలసాడి అప్పాయమ్మ,** భర్త కామేశ్వరరావు, కొత్తపాలెం, బ్రహ్మసమేద్యం గ్రామంలో మా ఇంటిదగ్గర **ది. 17-09-2022** సం॥లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 10 రోజులలో తెలియజేయగలరు.

బలసాడి తులసీభైరవస్వామి, తండ్రి కామేశ్వరరావు (లేటు)
డోర్.నెం. 12-3, కొత్తపాలెం,
బ్రహ్మసమేద్యం గ్రామం, కాట్రేనికోన మండలం
సెల్ : 9652149175

పశు గణన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా 21వ అఖిల భారత పశు గణన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ నియోజక వర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వెటర్నరీ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. ఎన్ని పశువులు, ఎన్ని జంతువులు, ఉన్నాయో ప్రభుత్వానికి తెలియజేయ దానికి ఇంటింటికి నమోదు చేయడానికి సిబ్బంది వచ్చినప్పుడు వివరాలు తెలియజేయాల న్నారు. ప్రభుత్వం చేపట్టిన పశు గణన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగానికి ఉపయోగపడే విధంగా పశువులకు భీమా, సీజనల్ వ్యాధుల్లో పశువులకు వాక్సిన్ వేయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు కూడా పశువులపై పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశువులకి వచ్చే వ్యాధులపై రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చిక్కం బాలచంద్ర యోగేశ్వర్, ఏలేశ్వరం, పలు మండలాల వెటర్నరీ వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీడీఓ ఉద్యోగ పదవీ విరమణ

విశాలాంధ్ర - ఆలమూరు : వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ పదవీ విరమణ తప్పదని ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ఎస్‌జెఆర్ ఫంక్షన్ హాల్లో స్థానిక ఎంపీడీవో కే జాన్ లింకన్ ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమాన్ని మండల పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ నెలా ఖరుతో ఆయన ఉద్యోగ పదవి విరమణ చేస్తారు. ముఖ్య అతిథులుగా ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి పి రాజబాబు (ఐఎఎస్), మాజీమంత్రి కేఎస్ జవహర్, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ విజయ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ జీఎస్టీ కృష్ణంరాజు పాల్గొన్నారు. జాన్ లింకన్ దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. మండల పరిషత్ కార్యాలయం అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి

బేరాబత్తుల రాజశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర-తాళ్ళరేవు : ముమ్మిడివరం నియోజవర్గం తాళ్లరేవు మండలం మల్లవరం గ్రామంలో కూటమి ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పి మల్లవరం గ్రామంలో డీజీపీ కళ్యాణమండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ముమ్మిడివరం నియోజవర్గం శాసనసభ్యులు దాట్ల బుచ్చిరాజును ముందుగా పలువురు దుశ్శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా దాట్ల బుచ్చిరాజు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో నియోజవర్గ పట్టభద్రుల ఎన్నికలకు సమయత్వం కావాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా సమావేశంలో ప్రతి మండలం గ్రామం దగ్గర నుండి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నమోదు చేసిన ఓటరు మన ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లా నియోజకవర్గ పట్టభద్రుల అభ్యర్థి పేరా భత్తుల రాజశేఖరంకు ఓటు వేసే విధంగా ప్రతి ఒక్కరు నియోజవర్గాలుగా, మండలాల వారిగా, గ్రామాలు, బూతులు వారిగా పేరాబత్తుల రాజశేఖరంకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తాళ్లరేవు మండలం ఎంపీపీ సునీత గంగాధర్, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, వాడ్రేవు వీరబాబు, టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి బాబి, మాజీ జెడ్పిటిసి పొన్నమండ రామలక్ష్మి, మందాల గంగ సూర్యనారాయణ, కుడిపూడి శివన్నారాయణ, అత్తిలి బాబురావు, ముత్యాల జయలక్ష్మి, నియోజవర్గ కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు గైట్ ఫార్మసీ వాలంటీర్

విశాలాంధ్ర - రాజానగరం : ప్రీ రిపబ్లిక్ డే వెస్ట్ జోన్ పరేడ్‌కు తమ కళాశాల విద్యార్థి ఎంపికవ్వడం అభినందనీయమని గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.డి.ధనరాజు అన్నారు. మండలం లోని గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాలకి చెందిన ఎన్ ఎస్ఎస్ వాలంటీర్ ఫర్హానా ఆఫ్మీ మొహమ్మద్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ కు ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధ కళాశాల తరపున ఎంపికయ్యింది. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ జారి చేసిన ఎంపిక పత్రాన్ని బుధవారం వాలంటీర్‌కి అందజేశారు.క్రీడల వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నవంబర్ 12 నుంచి 21వతేది వరకు కె.బి.సి నార్త్ మహారాష్ట్ర వర్సిటీ, జలగావ్ నందు జరగనున్న జాతీయ స్థాయి ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధ కళాశాల నుండి తమ కళాశాల విద్యార్థి హాజరవుతున్నట్లు చెప్పారు. అనంతరం పలువురు అభినందించారు. ఎన్ ఎస్ఎస్ పిఓ షేక్ మీరా తదితరులు విద్యార్థిని అభినందించారు.

డీఆర్వోగా వెంకటరావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)గా జె వెంకటరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో ఆయన బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డీఆర్వో జె వెంకటరావు, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాలను మర్యాదపూర్వకంగా కలిశారు.

లలిత గార్డెన్‌లో ఇంటింటికి తాగునీటి కుళాయిలు

హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు

విశాలాంధ్ర - కాకినాడ : తిమ్మా పురం గ్రామ శివారు ఏపీ ఎస్పీకి ఎదురుగా ఉన్న లలిత గార్డెన్‌కు ఇంటింటికి త్రాగునీటి కొళాయిలు ఏర్పాటు చేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక లలిత గార్డెన్‌కు సర్పంచ్ బెజవాడ విచ్చేసి త్రాగునీటి కుళాయిలు ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. కాలనీ వాసులుతో జర్నలిస్టు బిందాన సురేష్ బాబు మాట్లాడుతూ మంచినీటి కుళాయి గురించి వారి అభ్యర్థన మేరకు చిరకాల కోరిక సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ ద్వారా దీపావళి వెళ్లిన అనంతరం తాగునీటి సమస్య లేకుండా ఇంటింటికి కొళాయిలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సహకరించిన వార్డు మెంబర్ పోలిశెట్టి రమణి వీరబాబులకు కాలనీ వాసుల తరపున హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు. లలిత గార్డెన్ కాలనీవాసులు హరి, రంగబాబు, రామకృష్ణ, రామస్వామి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-గండేపల్లి : రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారునికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన గండేపల్లి గ్రామ శివారున ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా జగ్గంపేట వైపు నుండి రాజమండ్రి వైపునకు వెళుతున్న లారీని అదే దారిగుండా వెళుతున్న ద్విచక్ర వాహనదారుడు లారీని ఓవర్టేక్ చేయ బోయి అదుపు తప్పి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతని కాలికి బలమైన గాయం అయింది. అతడిని హైవే అంబులెన్స్ పై జీఎస్ఎల్ ఆసుపత్రికి తరలించడం జరిగింది అని హైవే పోలీస్ తెలిపారు. ద్విచక్ర వాహనదారుడు వెనకగుండా వస్తున్నటువంటి రెండు కార్లు, ఒక బస్సు ఒక ఐసర్ వ్యాన్ అదే మార్గం గుండా రావడంతో ఒక్క సారిగా సడన్ బ్రేక్ వేశారు. దీంతో ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏం జరగలేదు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్సై యువీ శివనాగబాబు తెలిపారు.

వాడపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామికి విరాళం

విశాలాంధ్ర-ఆత్రేయపురం : కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన అన్న ప్రసాద భవన నిర్మాణానికి దాతలు భారీ విరాళం సమర్పించారు. ఆలయ సమీపంలో నిర్మించనున్న వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి ఏలూరు వాస్తవ్యులు గొల్లపల్లి నాగబాబు, వారి కుటుంబ సభ్యులు రూ.1,31,232/-లు విరాళంగా అందజేసారు. వీరి కుటుంబ సభ్యులకి స్వామివారివారికి దివ్య ఆశీస్సులు వారికి దేవస్థానం నల్లం చక్రధరరావు డిప్యూటీ కమిషనర్, సిబ్బంది అభినందించారు.

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "అవినీతి అవగాహన వారోత్సవాలు"

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "అవినీతి అవగాహనా వారోత్సవాల" లో భాగంగా బుధవారం విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సూరంపాలెంకు చెందిన ఎంఎస్ఆర్ పవన్ కుమార్ (డిజిఎం), ఎస్ఎన్ మూర్తి (హెచ్ఆర్.) మరియు జె కోటేశ్వరరావు (మేనేజర్)లు విచ్చేసారని కళాశాల చైర్మన్ డా పి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ, వారి అనుభవాలను పంచుకుంటూ అవినీతిని ప్రశ్నించాలని, వాటిని మొదటనుండి త్రుంచాలని, మార్పు అనేది యువతతోనే మొదలవ్వాలని, సమాజానికి విశేష సేవలందించిన డా బిఆర్ అంబేద్కర్ మరియు స్వామి వివేకానంద వంటి వారి జీవిత చరిత్రలు తెలుసుకుంటూ, వారి ఆశయాల సారాన్ని అలవరచుకోవాలి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ ఎంవి హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్ సతీష్, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని మద్యం షాపులపై చర్యలు

- పాఠశాలలు నివాసాల మధ్య దుకాణాలు నిర్వహిస్తే పోరాటం

- కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలో నిబంధనలు పాటించని మద్యం షాపులపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించ కుండా పాఠశాల, జూనియర్ కాలేజీ సమీపంలో మద్యం షాపులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాఠశాల, కాలేజీలు, నివాసాల మధ్య మద్యం షాపులు పెట్టడానికి నిర్వాహకులు సిద్ధమవుతున్నారని తక్షణమే ఎక్సైజ్ అధికా రులు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని అటువంటి షాపులపై చర్యలు తీసుకోవాలని ఈశ్వరరావు డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించని షాపులపై జరిమానా విధిస్తామని, లైసెన్సులు రద్దు చేస్తామని అధికారులు చెప్తున్నప్పటికీ బ్రాందీ షాప్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా నివాసాల మధ్యనే మద్యం షాపులు పెట్టడానికి సిద్ధం చేశారన్నారు. నివాసాల మధ్య బెల్టు షాపులు నిర్వహించి అమ్మకాలు చేపట్టినప్పటికీ అధికారి యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు.

జాతీయ స్కేటింగ్ పోటీలకు ఎంపికైన కోటుం కుమార్ చందుకు అభినందన

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణ ంలో ఇటీవల అండర్ 14 స్కేటింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరచి జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైన కోటుం కుమార్ చందు శ్రీధర్‌ను కోనసీమ జెఏసీ చైర్మన్ మరియు ఉప్పలగుప్తం తహశీల్దార్ వాసా సామ్యూల్ దివాకర్ ప్రత్యేకంగా అభినందించి జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన చేసి జిల్లాకు మరింత గుర్తింపును తీసుకుని రావాలని కోరారు. అదేవిధంగా శ్రీధర్‌కు ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులను కోచ్లను ప్రత్యేకంగా అభినందిం చారు. మీనా అకాడమీ డైరెక్టర్ గెల్లా వెంకటేష్ వాలీ బాల్ సీనియర్ క్రీడాకారుడు కేఎన్ మూర్తి మరియు విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ మరియు ప్రైవేట్ స్కూల్ టీచర్ పచ్చిమాల రమేష్ బాబు పాల్గొన్నారు.

బాణసంచా షాపులకు అనుమతి

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో దీపా వళి పర్వదినం పురస్కరించుకుని మండలంలో బాణసంచా షాపులు వెలిశాయి మండలంలో 13 బాణాసంచా షాపులకు అనుమతి ఇచ్చినట్లు తాసిల్దార్ కెరాజ్యలక్ష్మి తెలిపారు మండలంలో దేవరపల్లి ఎర్నగూడెం యాదవోలు తదితర గ్రామాలలో బాణసంచా దుకాణాలు వెలిశాయి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ దుకాణ యజమాలను ఆదేశించారు ముఖ్యంగా విద్యుత్ వైర్లు పరిసర ప్రాంతాలలో లేకుండా చూసుకోవాలి అన్నారు మానస షాపులు వద్ద వాటర్ డ్రమ్ములు ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు 18 సంవత్సరాల లోపు పిల్లలను మానసంచా దుకాణాలకు దూరంగా ఉంచాలని దుకాణ యజమానులను తాసిల్దార్ రాజలక్ష్మి ఆదేశించారు.

రోడ్డెక్కిన నన్నయ వసతిగృహ విద్యార్థులు

- పురుగులు పడ్డ భోజనం మాకొద్దు
- విద్యార్థుల ఆకలి కేకలు
- పట్టించుకోని వర్సిటీ అధికారులు

ధర్నా చేస్తున్న విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తదితరులు

విశాలాంధ్ర - రాజానగరం : ఏపీలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయం అని గొప్పలు చెప్పే ఆదికవి నన్నయ వర్సిటీకి చెందిన వసతి గృహం విద్యార్థుల పరిస్థితి దయనీయంగా తయారైంది.నన్నయ విశ్వ విద్యాలయంలో డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ చదువు కుంటూ వసతి గృహం లో ఉండే మహిళా విద్యార్థులు తినే భోజనంలో పెద్ద పెద్ద పురుగులు, మాడిపోయిన కూరలు తినాల్సిన దుస్థితి నెలకొంది. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యార్దులు ఆకలి కేకలతో బుదవారం రోడ్డెక్కారు. అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆధ్వర్యంలో వర్సిటీ ప్రధాన ద్వారం ముందు విద్యార్థులు బైఠాయించి, చేతుల్లో ప్లక్ కార్డులు పట్టుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ సత్యసాయి మాట్లాడుతూ యూనివర్సిటీ హాస్టల్స్‌లో కనీస మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే వర్సిటీ అధికారులు కనీస స్పందన లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారని ధ్వజమెత్తారు. ప్రశ్నించిన విద్యార్థులని టార్గెట్‌చేస్తూ వారిని మానసికంగా ఇబ్బంది పెడుతున్నారనీ ఆరోపించారు.ఆహార నాణ్యత ప్రమాణం లేకుండా పురుగులతో కూడిన ఆహారం పెడుతున్నారని ఇప్పటికే వర్సిటీ ఉపకులపతి దృష్టిలో పెట్టమని ఆ సమయంలో ఇదంతా కామన్ అంటూ విద్యార్థులను సద్దుమణిచే ప్రయత్నం చేశారన్నారు. సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేకుంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

ఎమ్మెల్యే హామీతో విరమించిన విద్యార్థులు : నన్నయ వర్సిటీ వద్ద విద్యార్దులు చేపట్టిన ధర్నా అంశాన్ని తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన విషయాలను విద్యార్దులను అడిగి తెలుసుకున్నారు. పురుగులు మాడిన పదార్థాలతో భోజనం చేయలేకపో తున్నామని ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ సత్యసాయి, విద్యార్దులు జ్యోతిర్మయి, శ్రీ లక్ష్మీ, దివ్య, హేమలత తదితరులు ఆవేదనతో ఆయన ముందు వాపోయారు. అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రికి దూరంగా ఉందని చెప్పారు. దీంతో ఆందోళన విరమిస్తే సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యే విద్యార్థులతో సమావేశమయ్యారు. అక్కడ ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ విశ్వవిద్యాలయం హాస్టల్‌లో శుభ్రంగా ఉండాలని, పురుగులు పడిన భోజనాలు పెడితే ఊరుకునేది లేదని వర్సిటీ అధికారులను హెచ్చరించా రు.విద్యార్థులతో హాస్టల్ వెల్ఫేర్ ఒక కమిటీ మరొకటి విశ్వవిద్యాలయం సిబ్బంది కమిటీ వేయాలని సూచించింది. పది రోజుల్లో కమిటీ వేసి సమస్యల పరిష్కారం చేసేందుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ ధర్నాలో ఎమ్మెల్యే వెంట వర్సిటీ రిజిస్టర్ జి.సుధాకర్, హాస్టల్ వార్డెన్ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

క్యాట్ ఒలిపియాడ్లో సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు

విశాలాంధ్ర - రాజానగరం : ఇటీవలే రాష్ట్ర స్థాయిలో జరిగిన క్యాట్ ఒలింపియాడ్ పోటి పరీక్షల్లో తమ స్కూల్ విద్యార్దులు ఏకంగా 19 మంది సత్తాచాటరని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్ అన్నారు. మండలం లోని దివాన్ చెరువులోని శ్రీచైతన్య స్కూల్ నందు జరిగిన అభినందన సభలో విద్యార్దులకు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ స్కూల్ సి బ్యాచ్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనురిచి19 మంది విద్యార్థులు రెండవ దశ పోటీ పరీక్షకు ఎంపికయ్యార న్నారు. గణితం(మేథ్స్)లో 5, ఫిజిక్స్ లో 6, కెమిస్ట్రీలో 8 మంది విద్యార్థులు రెండవ దశ పోటి పరీక్షకు హజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎజిఎమ్ సురేష్, ఆర్ఐ. ఉదయ్ శంకర్, కోఆర్డినేటర్ అరుణ్, డీన్ విజయ్, ఉపాద్యాయులు తదితరులు విద్యార్థులను అభినందించారు.

అయ్యప్ప మాలధారుని గాయపరిచిన నీటి పిల్లి

విశాలాంధ్ర-ఆలమూరు : మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన విజయ్ కుమార్ అయ్యప్ప మాలదారుడు బుధవారం ఏటిగట్టుకు సమీపాన ఉన్న పెద్ద కాలువలో స్నానానికి దిగగా తనను నీటి పిల్లి గాయపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. దానితో ఆయనను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలి ంచి వైద్యం అందజేశారు. దీనిని పలువురు నీటీ కుక్కగా కూడా భావిస్తున్నారు. ప్రస్తుతం స్వామి మాలాధారణలు ధరించిన భక్తులు, కార్తీక మాసం పూజలు నిర్వహించే భక్తులు తెల్లవారు జాముున స్నానాలు చేసే సమయంలో జాగ్రత్తలు వహించాలని, అలాగే దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ అంశంపై పశువైద్యులను వివరణ అడుగగా నీటి పిల్లి చేపలను మాత్రమే తింటుందని మనుషులపై దాడి చేయదని ఈ సంఘటన ఏ విధంగా జరిగిందో అర్థం కావడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

పీహెచ్‌సీని సందర్శించిన డీఐవో

విశాలాంధ్ర - కరప : కరప మండలం వేళంగి పిహెచ్‌సిని డీఐవో డాక్టర్ కెవి సుబ్బరాజు బుధవారం సందర్శించారు. పీహెచ్‌సీ వేళంగిని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. డాక్టర్ క్రాంతి సౌజన్య ప్రతి వారం గర్భిణీ పరీక్షలు వివరాలు తెలిపారు. డాక్టర్ కెవి సుబ్బరాజు ఇమ్యునైజేషన్‌కు సంబంధించి విలువైన సూచనలు, సలహాలుచేశారు. హెచ్‌వి సూర్యకుమారి, ఫార్మసిస్ట్ త్రినాధ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో దీపావళి సంబరాలు

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు మండలం సుంకర పాలెం శ్రీ చైతన్య విద్యా సంస్థల ఉత్తరాంధ ఎగ్జిక్యూటివ్ ఎజియం యంవి సురేష్ ఆధ్వర్యంలో కాకినాడ రీజనల్ ఇంచార్జ పి గోపినాథ్ పర్యవేక్షణ లో స్థానిక సుంకరపాలెం మరియు యానాం శ్రీ చైతన్య పాఠశాల నందు పాం˘శాల ప్రిన్సిపల్ యంవివి విజయలక్ష్మి గిరిధర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణం రంగురంగుల రంగవల్లి కలతో, పిల్లల ఆటపాటలతో, దీపావళి అలంకరణలతో కళకళలాడింది. లోక కంఠకుడైన నరకాసురుడి అంతంతో లోకానికి వెలుగు వచ్చిందని అనగా అజ్ఞాతంపై జ్ఞానం సంపాదించిన విజయమని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో సుంకరపాలెం పాఠశాల డీన్ టి వెంకటరత్నం, యానాం డీన్ యం శేషగిరిరావు, ఎఒ కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ ఉషారాణి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ అన్నపూర్ణ, విజయ లక్ష్మి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాదాలగుంటలో 'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర - గోపాలపురం : 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలని వాదాలగుంట సర్పంచ్ జొన్నకూటి మణెమ్మ కోరారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం వాదాలగుంట గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన వ్యవసాయం, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వ్యవసాయ, ఉద్యాన శాఖల ద్వారా రైతులకు వస్తున్నటువంటి పథకాల గురించి రైతుల సమస్యల గురించి క్షుణ్ణంగా చర్చించారు. రైతులు మాట్లాడుతూ రాయితీపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు, సూక్ష్మ పోషకాలను అందజేయాలని రైతులు అధికారులను కోరారు.రైతు సేవ కేంద్రం సిబ్బంది బి. మూర్తి రాజు ప్రకృతి విభాగ సిబ్బంది శేషగిరి పాల్గొన్నారు.

సారా నరకాసురుని వధించినప్పుడే అసలైన దీపావళి

విశాలాంధ్ర - పిఠాపురం : సారా నరకాసురుని వధించినప్పుడు పేద ప్రజల జీవితాల్లో అసలైన దీపావళి అని మద్యపానం వ్యతిరేక ప్రచారం కమిటీ జిల్లా కన్వీనర్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలో గల జగ్గయ్య చెరువు ఎస్ టి కాలనీలో మద్యపానం వల్ల కలిగే అనర్థాలపై స్థానికులకు వివరించారు. ప్రజా సంఘాల నాయకులు సారా బ్రాందీ విస్కీ నరకాసురుని దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు.కిడ్నీ, లివర్ తదితర ఆరోగ్య ఇబ్బందులు ఎదురవుతాయి అన్నారు. కార్యక్రమంలో కరణం విశ్వనాథం, కౌన్సిలర్ కావాడి పోసయ్య, న్యాయవాది జీఎస్ భాస్కర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ కామర్స్ సేవల అందుబాటుకు ప్రత్యేక కార్యాచరణ

- కొనుగోలుదారులకు, వినియోగదారులకు ఉపయుక్తంగా మైస్టోర్స్ సెల్లార్
- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు :స్థానిక ఉత్పత్తులను, ఉత్పత్తిదారులను ప్రోత్సహించేందుకు ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్ డిసి) సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జిల్లా పరిశ్రమల, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాటాడుతూ ఓఎన్ డీసీ ప్లాట్ ఫాంలో జిల్లాలోని మండలాల వారీగా ఒక ఉత్పత్తిని విక్రయాలకు ఉంచే విధంగా వ్యవసాయ, ఉద్యాన, డిఆర్డిఏ, ఐటిడిఏ తదితర శాఖలు అర్హులైన వారిని గుర్తించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి ఒకొక్క ఏడు ఒకొక్క అసిస్టెంట్ డైరెక్టర్ ఒక రైతును వారి ఉత్పత్తులను ఆన్ లైన్లో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎస్ ఎంఇ కింద ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసి ఆయా ఉత్పత్తులను ఓఎన్ డీసీ ప్లాట్ ఫాంలోకి తీసుకు వచ్చేందుకు ఉద్యాన శాఖ డిడి, ఎల్ డిఎం లు ప్రధాన భూమిక వహించాలన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు వారు తయారు చేసే వివిధ పచ్చళ్లు, జూట్ బ్యాగ్స్, ఇతర వంటకాలు తదితరాలను ఈ విధానం ద్వారా విక్రయాలు చేపట్టేందుకు డిఆర్డిఏ, మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్ డిసి)మారుమూల ప్రాంతాల్లో ఉన్న చిన్న వ్యాపారులు, ఉత్పత్తిదారులకు ఒక వేదికగా నిలుస్తుందన్నారు. ఈ విధానాన్ని వినియోగదారులకు మరింత చేరువ చేయడంలో ఓఎన్ డిసి కీలక భూమిక పోషించబోతుందన్నారు. కార్పెట్ రంగానికి మారుపేరుగా నిలిచిన ఏలూరులో వాటికి ప్రత్యేక బ్రాండ్ కల్పించి ఓఎన్ డిసి నెట్ వర్క్ లో తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఐటిడిఏ పరిధిలో వెదురుతో అద్భుతమైన నైపుణ్యం, క్రియేషన్‌తో తయారుచేసే ఉత్పత్తులతో పాటు 10 రకాల గిరిజన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూముల విషయంపై ఎపిఐఐసి, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ద్వారకాతిరుమల మండలం పి. కన్నాపురంలో శ్రీసర్వారాయ సుదర్శ్ లిమిటెడ్ కు సంబంధించి నీటి సరఫరాపై తీసుకోవల్సిన చర్యలపై సాంకేతిక పరమైన అంశాలతో కూడిన టెక్నికల్ రిపోర్టును సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం ఇ.ప్రతాప్, ఇరిగేషన్ ఎస్ఇ సిహెచ్ దేవప్రకాష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎల్ డిఎం డి. నీలాద్రి, ట్రాన్స్ కో ఎస్ఇ పి. సాల్మన్ రాజు, వ్యవసాయశాఖ జెడి హబీబ్ భాషా, ఉద్యానశాఖ డిడి రామ్మోహన్, ఎపిఐఐసి జెడ్ఎం కె. బాబ్జి, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్. త్రినాథరావు, కాలుష్యనియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ డిడి విజయ్ కుమార్, మత్స్యశాఖ జెడి నాగలింగాచారి, పెప్సీ సభ్యులు ఎన్. వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు సిర్రా భరత్ తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న భూమికి పట్టాలు ఇవ్వాలి

సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : గత 35 సంవత్సరాలుగా దళితులు సాగు చేస్తోన్న భూములకు పట్టాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో అధికారులకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ భూమి లేని నిరుపేద దళిత కుటుంబానికి ఎకరం చొప్పున భూమి ఇవ్వాలని డిమాండ్ చేసారు. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులు ప్రకారం ప్రభుత్వ భూములు మూడు సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నట్లయితే వారికి పట్టాలు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ కూడా అధికారులు చట్టాన్ని అమలు చేయడంలో అలసత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పేదలు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు సాగు చేసుకుంటున్నా 19 ఎకరాల 60 సెంట్లు భూమికి తక్షణం పట్టా, పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలపరెడ్డి వెంకటరెడ్డి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచె వసంతరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొలిమే బాలయేసు కలపాల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ పుట్టా

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : ఏలూరు జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు మరియు మీడియా మిత్రులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి పర్వదినం సిరుల తల్లి లక్ష్మీదేవి కృపా కటాక్షాలు ప్రతి ఇంటిపై కురిసి, ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ మహేష్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ దీపావళి కానుకగా దీపం పథకం ద్వారా అక్కా చెల్లెమ్మలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల జీవితాల్లో నూతన వెలుగులు నింపారని తెలిపారు. చిన్నారులు, యువత బాణసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ యువతకు సూచించారు.

కనుమరుగైన పండుగ వాతావరణం

- బీకేఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-ఏలూరు: పెరిగిన ధరలతో నిత్యవసర వస్తువులు కొనలేని ప్రజలు దీపావళి టపాసులు కొని ఏ విధంగా పండుగ చేసుకుంటారని బీకేఎం యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు విచారం వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరగడం కారణంగా దీపావళి పండగ పూట పిండి వంటలు వండుకోలేని స్థితిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, బీకేఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభు త్వం దీపావళి, సంక్రాంతి తదితర పండుగల సందర్భంగా పౌర సరఫరా శాఖ ద్వారా బెల్లం, మంచి నూనె, గోధుమ పిండి, శనగలు, పంచదార తదితర వస్తువుల్ని చౌకగా, ఉచితంగా ప్రజలకు ఇచ్చేదని ఆయన తెలిపారు. అవి ఇవ్వని కారణంగా, నూనె, పప్పులు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల పేదలు, సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసే స్థితిలో లేని కారణంగా పండగ వాతా వరణం ఆయా వర్గాల కుటుంబా లలో కనుమరుగైందని వెంకటేశ్వరరావు పేర్కొ న్నారు. పప్పులు మంచి నూనె ఇతర నిత్య వసర వస్తువులు, కూరగాయల ధరలను నియంత్రించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలతో దీపావళి పండుగకు ప్రజలను దూరం చేసిన ప్రభుత్వ వైఖరిని ఆయన ఖండించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కేంద్రంలో రాష్ట్రంలో అధికారు లకు వస్తే పెరిగిన ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చి ధరలను తగ్గించకపోగా మరింత పెరిగేందుకు ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నా యని ఆయన విమర్శించారు.

కొవ్వూరు ప్రాంతంలో పుష్కర్ ఘాట్లు

పరిశీలించిన ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి

విశాలాంధ్ర - కొవ్వూరు : రాబోయే అఖండ గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా ఇప్పటినుంచే క్షేత్రస్థాయిలో పుష్కర ఘాట్లను పరిశీలించడం జరుగుతుందని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. బుధవారం ఎంపీ పురందేశ్వరి, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, స్థానిక శాసన సభ్యులతో కలిసి కొవ్వూరు గోష్పాదాల రేవు నుండి లాంచీ లో బయలుదేరి కొవ్వూరు ప్రాంతంలో ఉన్న పుష్కర ఘాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లా డుతూ 2027 పుష్కరాలకు సంబంధించి పుష్కర ఘాట్స్ అభివృద్ధి తో పాటు చేపట్టే ప్రతి పని శాశ్వతంగా ఉండేలా కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రతి ఘాట్ నందు సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. పుష్కరాలకు అధిక సంఖ్యలో యాత్రికులు వచ్చే అవకాశం ఉందని, ఇందుకు సంబంధి ంచి ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు, వైద్య శిబిరాలు, సెక్యూరిటీ, అంతర్గత రహదారుల అభివృద్ధి, ప్రస్తుతం ఉన్న ఘాట్స్ లభివృద్ధితో పాటు నూతనంగా మరి కొన్ని ఘాట్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించే విధంగా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ముప్పిడి వెంకటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ చిన్నరాయుడు, ఆర్డీవో రాణి సుస్మిత, తాసిల్దార్ ఎం. దుర్గాప్రసాద్, మున్సిపల్ కమిషనర్ టీ.నాగేంద్ర కుమార్, రామకృ నాయకులు కంఠమణి రామ కృష్ణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్ది పట్ల శివరామకృష్ణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు తదితర ఎన్డీఏ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-ప్రతినిధి ఏలూరు: స్థానిక కలెక్టరేట్‌లో ఉన్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ లు భద్రపరిచే గోడౌన్ ను బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవిఎం గోదాము, తాళాలు, సీసీ కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. అనం తరం సెక్యూరిటీ లాగ్ బుక్‌ను పరిశీలించి అందులో సంతకం చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట కపిలేశ్వరపురం మండలం కమ్యూనిటీ పారా మెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిపియంపి అసోసియేషన్), ఆధ్వర్యంలో సూర్యమహల్ వెనుక టెలిఫోన్ ఎక్స్చేంజ్ వద్ద ఉమాలేబ్ వారి ఆఫీస్ వద్ద ధన్వంతరి జయంతి నిర్వహించారు. జిల్లా కోశాధికారి మట్టా వీరబాబు, ఉపాధ్యక్షులు బళ్ల వెంకటరవణ, కె గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రామకృష్ణ, మండ పేట పట్టణ ప్రధానకార్యదర్శి యిరవాడ రవికుమార్, కోశాధికారి వాసపల్లి కనకరాజు ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

అనాధ వృద్ధులకు దీపావళి పండుగ

విశాలాంధ్ర - కరప : దేవాదాయ శాఖలో సీనియర్ అధికారి. నీతి నిజాయితీకి మారుపేరుగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం జాయింట్ కమిషనర్ హోదాలో ప్రముఖ పుణ్యక్షేత్రం విశాఖ జిల్లా సింహాచలం ఆలయ కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆ శాఖలో ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ప్రస్తుతం జాయింట్ కమిషనర్ అయ్యారు. ఆయన చేస్తున్న మహత్కార్యం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుం టోంది. కరపమండలం నడకుదురు గ్రామంలో జనావళి అనాధ వృద్ధాశ్రమం ఉంది. సరిగ్గా 20 ఏళ్ల క్రితం ఆయన ఈ ఆశ్రమంలో ఉన్న వృద్ధులు అందరికీ పండ్లు, బ్రెడ్, స్వీట్లు, మెడిసిన్లు, టూత్ పేస్ట్, కొబ్బరినూనె, ఓఆర్ఎస్, షాంపూ, సబ్బులు, ఇలా అన్ని రకాలా వారికి అవసర మయ్యే వస్తువులతో పాటు నూతన వస్త్రాలు, తువ్వాళ్ళు, పంచెలు, దుప్పట్లు ఇచ్చి రుచికరమైన పండగ భోజనం అందించడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఆ ఏడాది నుంచి నేటికీ 20 ఏళ్లు పూర్తయింది. ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తున్నారు. దీపావళికి ఒకరోజు ముందే ఆయన ఈ కార్యక్రమం జరిపిస్తారు. అనంతరమే ఆయన తన ఇంటిలో దీపావళి చేసుకుంటారు. ఇక్కడ ఉన్న వృద్ధులను తన కుటుంబ సభ్యుల్లా చూసుకోవడం ఆయనకు అలవాటయింది. అప్పుడప్పుడు ఇక్కడికి వచ్చి వారితో మాట్లాడి వెళ్తుంటారు. గురువారం దీపావళి కావడంతో బుధవారం ఆయన ఈ కార్యక్రమాన్ని జరిపించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈఓలు కే సుబ్రహ్మణ్యం, వడ్డాది సత్తిబాబు, కేతిరుమల రవితేజ, సిబ్బంది చీర్ల శ్రీనుబాబు, కుమార్, లోవ ప్రసాద్, జర్నలిస్టు సంఘాల ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.